# పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రత ముఖ్యం

- ముస్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 27** పురపాలక కేంద్రంలో పోచంపల్లి పురపాలక సంఘం లో శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉండడం ద్వారానే మున్సిపల్ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శ్రీ వాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బాధ్యత కార్మికులకు షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా పురపాలం కానీ అనునిత్యం పారిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల ఆరోగ్య భద్రత ఎంత ఎంతో ముఖ్యమైందని ఆమె అన్నారు. మున్సిపల్ పారిశుభ్రంగా ఉండడంలో కార్మికులే కాకుండా ప్రజలు కూడా భాగస్వాములై ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండమధు, దేవరాయకుమార్, మున్సిపల్ మేనేజర్ ఎన్ నిర్మల, మెప్మా పీడీ రమేష్, బస్తి ధవఖాన వైద్యాధికారులు కపిల, శ్వేత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతిరెడ్డి , ఆరోగ్య కార్యకర్తలు గోపాలరావు, జానకి,అనురాధ, ఆశా కార్యకర్తలు సువర్ణ,మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి 109వ జయంతి










నవభూమి
నల్లగొండ
అనుబంధం
28 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:5
www.epaper.navabhoomi.in


# నేడు అజీద్‌కు త్యాగరాయ గాన సభలో అక్కినేని ఎక్సలెన్స్ మీడియా అవార్డు

- మూడున్నర దశాబ్దాలుగా పత్రికారంగంలో ఉన్న అజీద్
- హైదరాబాద్ మిర్రర్,ఆదాబ్ హైదరాబాద్,ప్రజాపాలన, అక్షరం పత్రికలకు ఎడిటర్‌గా పని చేసిన అజీద్
- కవిగా ఇటీవలే వెలుబడిన తురకవాడ కవితా సంపుటి



**గరిడేపల్లి నవభూమి:** మండల పరిధిలో గడ్డిపల్లి గ్రామానికి చెందిన నవభూమి పత్రిక సంపాదకులు షేక్ అబ్దుల్ అజీజ్ కి అరుదైన గౌరవం దక్కింది తురకవాడ కవితా సంపుటి ఒకటి చదివితే చాలు! అజీద్ ఎవరు? ఏమిటి? ఆయన ప్రస్థానం ఎలా మొదలైంది? తాను పుట్టి పెరిగిన సమాజం పట్ల ఒక జర్నలిస్టుగా, రచయితగా, కవిగా, సీనియర్ తెలుగు పత్రికా సంపాదకులుగా అనుభవం ఏమిటి? అభిప్రాయం ఎలా ఉంది? అర్థమవుతుంది. మరోవైపు అజీద్ అంటే సీనియర్ జర్నలిస్టు పత్రికా సంపాదకులు తురకవాడ కవి అని తెలిసిన పత్రిక సాహిత్య రంగంలోని మిత్రులకు సున్నితమైన ఆయన వ్యక్తిత్వం, సునిశితమయిన పరిశీలన, తాను చేసే పని పట్ల నిబద్ధత, స్వీయ క్రమశిక్షణ, గమ్యాన్ని ఎంచుకోవడంలోనే కాదు నిత్య గమనశీలిగా తనను తాను సరైన తొవ్వలో పెట్టుకోవడం ఇటువంటి సవ్యసాచులకే చెల్లుతుంది. అడుగడుగునా తన (నేపథ్యం తెలిసి) విజయాలకు అడ్డుపడుతూ తొక్కేయాలని చూసిన వారిని కూడా చిరునవ్వుతో క్షమించగలిగే స్నేహశీలి. అందుకే తనను ఎంతమంది అణచివేయాలని చూసారో కాదు తాను ఎంతమందికి చేయూతనిచ్చానో మాత్రమే గుర్తుపెట్టుకున్నారు. షరీఫా బీ, ఖాజా మొహియుద్దీన్ ల సంతానంగా ఉమ్మడి నల్గొండ జిల్లా గడ్డిపల్లి గ్రామంలో తొలి అడుగులు వేసిన అజీద్, అందరు యువకుల్లాగే హైదరాబాద్ మహానగరానికి చేరుకున్నారు. యవనంలో ఏమేమి కలలు గన్నారో నాకు తెలియదు గానీ బహుశా వాటన్నిటిని కష్టపడి ఇష్టపడి సాధించుకున్నారని మాత్రం రూఢిగా చెప్పగలను. ప్రస్తుతానికి వస్తే రేపు అనగా శనివారం సెప్టెంబర్ 28న, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ శృతిలయలు ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సిల్వెల్ కార్పొరేషన్, ఆదర్శ ఫౌండేషన్ సంస్థల సహకారంతో పద్మభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలలో భాగంగా "సిల్వెల్ శృతిలయలు అక్కినేని మీడియా ఎక్సలెన్సీ అవార్డు - 2024"ను, శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో అందుకోబోతున్నారు.



# మున్సిపల్ చైర్మన్‌పై ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్బంగా అలరించిన సతీష్ మహిళా డప్పు బృందం




**గరిడేపల్లి నవభూమి** తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూరిజం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %ద% తెలంగాణ టూరిజం సంస్థ నిర్వహించిన జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మహిళా డప్పు కళా బృందం కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు . తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ గారి సహకారంతో. అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ గారి సౌజన్యంతో డప్పులా దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు.నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర హైదరాబాద్లో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవంలో పాల్గొన్నా సతీష్ మహిళా డప్పు కళాకారులందరు హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయ ఖాళీ స్థల విక్రయానికి స్థల పరిశీలన



**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు ఒక సివిల్ కేసులో బాధితుడికి చెల్లించవలసిన పరిహారం ప్రభుత్వం చెల్లించకపోవడంతో అట్టి పరిహార పైకం వసూలు నిమిత్తం హుజూర్ నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని 100 గజాల ఖాళీ స్థలాన్ని బహిరంగ వేలం లో కోర్టు ద్వారా విక్రయించడానికి శుక్రవారం స్థానిక న్యాయస్థానం ఫీల్డ్ అసిస్టెంట్ బానోతు అచ్చాలు ప్రదేశాన్ని పరిశీలించి కొలతలు కొలిచి హద్దులు నిర్ణయించారు. న్యాయస్థానం ఫీల్డ్ అసిస్టెంట్ న్యాయమూర్తికి తన నివేదికను అందించనున్నారు. నివేదిక అందిన తదుపరి తహసిల్దార్ కార్యాలయ ఖాళీ స్థల ముసు కోర్టు ద్వారా బహిరంగ వేలం లో విక్రయించడానికి న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

## బెస్ట్ ఎంప్లాయ్‌కి సన్మానం

**సూర్యాపేట–నవభూమి:** టీజీ ఆర్టీసీ విధుల్లో విధులు నిర్వహిస్తున్న వారిలో ఎంప్లాయీస్ గా సూర్యపెట్ హైటెక్ బస్ స్టాండ్ నుండి వంశి మరియు కొత్త బస్టాండ్ నందు రమేష్‌ను రవీందర్ శాలువాతో సత్కరించడం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్గో యందు పనిచేయు వారందరూ ఈవిధంగా ఉత్సాహంగా పని చేస్తూ కార్గో సేవలు అభివృద్ధికి తొడుపాటుగా ఉండాలని కోరుకున్నారు ఇట్టి కార్యక్రమంలో సేల్స్ టీం శ్యామ్ జని పాషా హరిలాల్‌న్ రావు రాజశేఖర్ పాల్గొన్నారు



### నికార్సైన కమ్యూనిస్టు యోధుడు

# కామ్రేడ్ దాసరి రామకృష్ణ

◆ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్,పోటు ప్రసాద్



**గరిడేపల్లి నవభూమి** తన జీవితాంతం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను బుజాన వేసుకోని పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ దాసరి రామకృష్ణ అని సీపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్,పోటు ప్రసాద్ లు అన్నారు.శుక్రవారం గరిడేపల్లి మండల పరిధిలోని కల్మలచెర్వు గ్రామ సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ,సీపిఐ మండల మాజీ కార్యదర్శి,సింగిల్ విండో మాజీ చైర్మన్ దాసరి రామకృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కల్మలచెర్వు గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ ,పోటు ప్రసాద్ లు ముఖ్య అతిథిలు గా హాజరై మాట్లాడుతూ,అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన కల్మలచెర్వు గ్రామంలో, మద్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన దాసరి రామకృష్ణ తన జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం కోసం,తన చివరి శ్వాశ వరకు పని చేసి అమరుడైనాడని వారు అన్నారు. సీపిఐ మండల కార్యదర్శి గా రెండు సార్లు పని చెసినారని,మండలం లో పార్టీ బలోపేతానికి కృషి చేయటమే కాక,పై పార్టీ నిర్ణయాలను, విధానాలను,కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేశారని ఆయన అన్నారు. తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు దాసరి రామకృష్ణ అన్నారు .ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాక కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి గ్రామ ప్రజల,మండల ప్రజల మన్ననలను చొరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు దాసరి రామకృష్ణ అని ఆయన అన్నారు. ఈ అంతిమ యాత్ర సందర్భంగా జరిగిన సంతాప సభకు సీపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అద్యక్షత వహించగా,సీపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,సీపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దనుంజయ నాయుడు,మండవ వెంకటేశ్వర్లు,గుండు వెంకటేశ్వర్లు,సీపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి బీసాహెబ్ అలీ,సింహాద్రి,లక్ష్మి,సత్యం,మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,యడ్ల అంజిరెడ్డి,బుజ్జిబాబు,షేక్ దస్తగిరి,పందిరి నాగయ్య,కంబాలపల్లి వెంకటనారాయణ,చప్పిడి శంభిరెడ్డి,ఈశ్వరా చారి,దాసరి లక్ష్మయ్య,దాసరి శ్రీను,పున్న రాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి

# 109వ జయంతి

◆ మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 27** మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి.పురపాలక కేంద్రంలో శుక్రవారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి 109వ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రత్యేక తెలంగాణ, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ అని రాష్ట్ర గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా మున్సిపల్ చైర్మన్, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి హాజరై ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహానికి పూలమాలలు వేసి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ జీవితం పూర్తిగా ప్రజల కోసమే అంకితం చేసిన గొప్ప వ్యక్తిని వారు తెలిపారు. బీసీ హక్కుల పోరాటం సామాజిక న్యాయం కోసం చేసిన ఆయన కృషి మరువలేని వారు తెలిపారు. 95 ఏళ్ల వయసులో కూడా తెలంగాణ ఉద్యమం కోసం ఢిల్లీలో దీక్ష చేసిన గొప్ప నాయకుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ అని కొనియాడారు. ఆయన చూపించిన స్ఫూర్తి సాధించిన ఆశయాల బాటలోమనం నడవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి,పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, కౌన్సిలర్లు గుండు మధు, కర్నాటి రవీందర్, దేవరాజ్ కుమార్,చేనేత టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు యుగేందర్, మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీతా సత్యనారాయణ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీత వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, నాయకులు కోట మల్లారెడ్డి, ఏలే బిక్షపతి, సురపల్లి రమేష్,కర్నాటి అంజమ్మ, బొగ నరసింహా, భారత బాలరత్నం, కడవేరు చంద్రమౌళి, భారత భూషణ్, బొమ్మ హరిశంకర్, రుద్ర సూర్య ప్రకాష్, కటకం శ్యామ్, భారత గిరి వాసు, చింతకింది కిరణ్, సీత శ్రవణ్, తదితరులు ఉన్నారు.





# బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

## బీసీ నేత ధనుంజయ నాయుడు వెల్లడి



**హుజూర్‌నగర్ నవభూమి ప్రతినిధి** బీసీ ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనంజయ నాయుడు వెల్లడించారు శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ...బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి బీసీ హక్కులను సాధించడమే సంఘము యొక్క లక్ష్యమని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల హక్కులకై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు నిర్వహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాల నిర్మాణం కొరకై బలమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని బలహీనవర్గాల రక్షణకై వివిధ పద్ధతుల్లో ఉద్యమాలు నడిపించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా చట్టసభల్లో వాటాకై నేటికీ ఉద్యమించాల్సిన రావడం దురదృష్టకరమని, చట్టసభల్లో వాటా అంటే 50% రిజర్వేషన్ అమలు కావాలని అని ఇటీవల తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేవలం బీసీలకు 21 స్వీట్లు మాత్రమే ఇచ్చారని... అయినా ప్రతి పార్టీ నేత బీసీల కోసమే తమ పార్టీ పాటుపడుతుందని బీసీల అభ్యున్నతే తమ లక్ష్యమని బీరాలు పలుకుతుంటారే తప్ప అమలులో చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు.బీసీల ఉద్యమానికి అన్ని పార్టీలు అండగా ఉండాలని అన్ని పార్టీల్లో ఉన్న బీసీలు రాజకీయాలకు అతీతంగాఐక్య ఉద్యమాలు నిర్మించడం ద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు

# దాసరి రామకృష్ణ మృతి తీరని లోటు





**గరిడేపల్లి నవభూమి** మండలం, కల్మలచెరువు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ దాసరి రామ కృష్ణ మృతి బాధాకరం, తీరని లోటు అని బీఆర్ఎస్ పార్టీ గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్. చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి అన్నారు. ఈరోజు వారి నివాసానికి వెళ్లి, వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి వారి భౌతిక కాయానికి, పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కల్మలచెరువు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్గురి సత్య నారాయణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సప్పిడి శంబిరెడ్డి వెంకటనారాయణ, దస్తగిరి, గంధం ఎల్లయ్య, దాసరి లక్ష్మయ్య, దాసరి శ్రీను, మీసాల సైదులు, కొల్లపుడి భూశాలు మరియు కల్మలచెరువు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### మున్సిపల్ చైర్మన్‌పై ప్రశ్నలు సంధించిన

# కాంగ్రెస్ కౌన్సిలర్లు

- మున్సిపల్ కమిషనర్‌పై ధ్వజమెత్తిన చైర్మన్ భార్గవ్
- గందరగోళంగా సాగిన సమావేశం









**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 27:–** మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ తిరునగరు భార్గవ్ పై కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రశ్నలు సంధించగా తాను మున్సిపల్ చైర్మన్.. తనకు అధికారం ఉందా.. ప్రోటోకాల్ పాటిస్తున్నారా అంటూ మున్సిపల్ కమిషనర్ పై విరుచుకుపడ్డ మున్సిపల్ చైర్మన్ భార్గవ్. శుక్రవారం ఉదయం మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ సభ్యులను పలకరిస్తూ కమిషనర్ ఎండి. యూసుఫ్ ను ప్రశ్నించారు. మున్సిపాలిటీగా చైర్మన్గా తాను పదవిలో ఉన్నాననే అనుమానం తనకే వస్తుందని, ఇక పట్టణ ప్రజలు ఏం ఆలోచిస్తారంటూ నిలదీశారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాలలో కనీసం తన పేరు కూడా ప్రస్తావించకుండా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కనీసం తనకు సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలను చేపట్టడాన్ని తప్పుపట్టారు. చైర్మన్ అడిగిన ప్రశ్నలకు కమిషనర్ ఎండి యూసఫ్ సమాధానం ఇస్తూ చైర్మన్ కు, కౌన్సిల్ కు తెలియకుండా ఇకపై ఎలాంటి కార్యక్రమాలను, అభివృద్ధి పనులను నిర్వహించబోమని సభకు హామీ ఇచ్చారు. అనంతరం పారిశుధ్య నిర్వహణ, 2 ప్రధాన మురికి కాల్వలలో పూడికతీతకు సంబంధించి జూలై నెలలో అత్యవసర సమావేశంలో టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని కౌన్సిల్ తీర్మానించిన నేటికి పనులకు టెండర్లు ఎందుకు పిలవలేదని చైర్మన్ మున్సిపల్ డీఇఇ వెంకన్నని వివరణ కోరగా నిధుల కొరత కారణమని చెప్పడంతో చైర్మన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డుల అభివృద్ధి విషయంలో మున్సిపల్ చైర్మన్ పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తూ ప్లకార్డులు చేతబూని డయాస్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇదే తరహాలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా త్రాగునీటి సమస్య, అభివృద్ధి పనులను చేపట్టడం లేదని నిరసిస్తూ వారు కూడా ప్లకార్డులను చేతబూని నిరసన వ్యక్తం చేసి వాకౌట్ చేశారు. బిజెపి ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవిశ్యాం మున్సిపల్ అధికారుల పనితీరును నిరసిస్తూ సభ నుండి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్మన్ భార్గవ్ తో సుమారు గంటపాటు వాదించారు. నాలుగేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డులకు చిల్లిగవ్వ అభివృద్ధి పనులకు కేటాయించలేదని, చైర్మన్, మాజి ఎమ్మెల్యే భాస్కర్ రావు కలిసి ఏకపక్షంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లకు లక్షల రూపాయల మేర పనులు మంజూరు చేయ లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లకు అధికారిక కార్యక్రమాల్లో మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కౌన్సిలెర్లను కౌన్సిలరుగా గుర్తించారా అని వాగ్వాదానికి దిగారు. అంతా ఏకపక్షంగా సాగించారు. 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన మున్సిపల్ సాధారణ సమావేశం ఎలాంటి తీర్మానాలను ప్రవేశ పెట్టక ముందే ముగిసింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల చరిత్రలో ఏ సమావేశానికి రాని వివిధ శాఖల అధికారులు హాజరు కాగా వారిని అడిగే అవకాశం కౌన్సిలర్లకు దక్క లేదు. విద్యుత్ సమస్యలపై కొంతమంది కౌన్సిలర్లు ఎఇ వెంకటేశ్వర్లును ప్రశ్నించారు. సమావేశంలో టీపిఓ సోమయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి , బంగారుగడ్డ యుపిహెచ్సి డాక్టర్ నిపుణ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ హే సేవ కార్యక్రమాలు

**పెన్‌పహాడ్, సెప్టెంబర్27( నవభూమి)** పెన్ పహాడ్ మండల కేంద్రంలో స్వచ్ఛ హే సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛ హే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పెన్ పహాడ్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రంగా ఉన్న చెత్తాచెదారాలను, పిచ్చి మొక్కలను, గడ్డి మొక్కలను తొలగించడంలో చురుకుగా వేగంగా పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది చిలువేరు సైదులు, ఒగ్గు నరేష్, ఒగ్గుమట్టయ్య,లింగయ్య, కారోబార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# అంగన్వాడి కేంద్రాలలో మొక్కలు నాటారు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 27:-** పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టార్ చింతపల్లి అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం పోషకాహార ప్రదర్శన నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.సుశీల మాట్లాడుతూ గర్భిణి బాలింతలు కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవాలి వారి ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని సమతుల ఆహారము తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి 2 మొక్కలు నాటుకోవాలని, పెరటి తోటలు పెంచుకొని నాణ్యమైన ఆకుకూరలు, కూరగాయలు వారి ఇండ్లలో పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ లక్ష్మి, సరిత, అంగన్వాడీ టీచర్స్ వజ్రమ్మ, అంజమ్మ, సుజాత, జ్యోతి, ఆశ వర్కర్స్, తల్లులు పాల్గొన్నారు.

# బెస్ట్ టూరిస్ట్ అవార్డ్స్ ప్రదానోత్సవం

**నెల్లూరు,సెప్టెంబర్ 27,(నవభూమి)::**పర్యాటక రంగం అంతర్జాతీయ సామాజిక, సంస్కృతిక, రాజకీయ, ఆర్థిక వికాసానికి దోహదపడే విషయాలను ప్రస్తావిస్తారని తెలంగాణరాష్ట్ర మాజీ పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త పేర్కొన్నారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్ సైఫాబాద్ లోని ది అన్మోల్ కా%శీ%టినెంటల్ హోటల్ నందు ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా జరిగింది.అనంతరం బెస్ట్ టూరిస్ట్ అవార్డుగ్రహీతలు మీర్ అహ్మద్ ఆలీ (నైస్ టూర్స్%డ% ట్రావెల్స్),డాక్టర్ బోగ కోదండఫాణి (సావరిన్ ఎస్టేట్స్%డ% మల్టీ ట్రేడర్స్),డి.రఘు రామ్ (శ్రీ బాలాజీ ట్రేడర్స్),ఎన్.విలాస్ (హైదరాబాద్ హాలీడేస్) లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి కళారత్న,లయన్,డాక్టర్ ఎస్.పి.భారతి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముందుగా జరిగిన కవిసమ్మేళనం,సా%శీ%స్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ రాజు,ఎస్. రామచంద్రరావు, సర్వేపల్లి గోపి కృష్ణ,వి.వి. మహేశ్వరరావు,చేవూరు విష్ణు వర్ధన్,డాక్టర్ రాధా కుసుమ,వై.చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# డిగ్రీ కళాశాలలో బధిర విద్యార్థులకు కోర్సు

◆ రూ.13కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్





**మిర్యాలగూడ -నవభూమి:** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బధిర విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన అనేక రకాల హ్యాండీ క్రాఫ్ట్స్, కళాకృతుల స్టాల్ ను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సందీపా రెడ్డిని అభినందించారు అలాగే వారికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించినందుకు గాను వారిని శాలువాతో సన్మానించారు.అలాగే ఉపాధ్యాయుల విన్నపించినట్టుగా వచ్చే విద్యా సంవత్సరానికి బధిరుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కోర్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.అలాగే ఇలాంటి ప్రతిభ కలిగిన యువతను ప్రోత్సహించేందుకు వారిలో మరింత నైపుణ్యం పెంచేందుకు రూ.15 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నీ కూడా త్వరలో మిర్యాలగూడలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అలాగే ఇలాంటి హ్యాండ్ మేడ్ ప్లాస్టిక్ రహిత వస్తువుల, తయారీలను, వాడకాలను పెంచడం వలన క్రమక్రమంగా ప్లాస్టిక్ నీ పూర్తిగా నియంత్రించగలమన్నారు.అందులో భాగంగానే మొదట ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి మీ అందరి సహకారం చాలా అవసరమని అన్నారు.అనంతరం జూనియర్ కళాశాల భవనం నిర్మాణం పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ అతి త్వరగా నిర్మాణ పనులు పూర్తి అయ్యే విధంగా అధికారులకు ఆదేశిస్తామని అన్నారు .కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నడిపించేవారు లేక.. నరకయాతన

**నల్గొండ -నవభూమి:** రోగులకు కార్పొరేట్ వైద్యం అందించాల్సిన జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో అజమాయిషీ లేకపోవడంతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రూ.లక్షల విలువైన పరికరాలున్నా వాటిని నిర్వహించే వైద్యులు, ఆపరేటర్లు లేకపోవడంతో అవి మూలకుపడ్డాయి. నల్గొండ, సూర్యాపేట, భువనగిరిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రు(జీజీహెచ్)లను 'ఈనాడు' గురువారం పరిశీలించగా.. పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.నల్గొండ జీజీహెచ్‌లో...గుండె రోగులను పరిశీలించే 2డీ ఇకో, ఈసీజీ మిషన్లు పనిచేయడం లేదు. గుండె సంబంధిత వైద్యుడు (కార్డియాలజిస్టు) లేకపోవడంతో వీటిని పట్టించుకునేనాథుడు లేదు. దీంతో రూ.లక్షల విలువైన పరికరాలు వృథాగా పడి ఉన్నాయి.ఆపరేషన్ల సమయంలో మనిషి ఎక్స్‌రే ఫొటోలను కచ్చితంగా గుర్తించే సీ - ఆర్మ్ మిషన్ నిరుపయోగంగా మారింది. సుమారు రూ.13 లక్షలకు పైగా విలువ చేసే మిషన్ పనిచేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఆసుపత్రిలో ప్రస్తుతం అంతా ఇన్‌ఛార్జుల పాలనే సాగుతోంది. గత ఏడు నెలల్లో నలుగురు సూపరింటెండెంట్లు మారగా.. వైద్య కళాశాల ప్రిన్సిపళ్లు సైతం ముగ్గురు మారారు. ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఆర్ఎంవోలు మొత్తం 8 మంది ఉండాల్సి ఉండగా..ఐదుగురు మాత్రమే ఉన్నారు.కీలకమైన డయాలసిస్ కేంద్రంలో మూత్రపిండాల నిపుణులు లేరు. ప్రస్తుతం సాంకేతిక నిపుణుడితోనే ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఓపీకి వచ్చే సామాన్యులంతా బయట ప్రైవేటు మెడికల్ దుకాణాల్లోనే మందులు కొనుగోలు చేస్తున్నారు.మందుల సరఫరాతో పాటూ రోగులకు భోజనం అందించే కాంట్రాక్ట్ కాలపరిమితి ముగిసి మూడు నెలలు గడిచినా కొత్తగా టెండర్లు పిలవడం లేదు.ఇటీవల జరిగిన బదిలీల అనంతరం వైద్య, విద్య సంచాలకుల పరిధిలో మొత్తం 77 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం కేవలం 33 మందే ఉన్నారు. మిగిలిన 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.వైద్య విధాన పరిషత్‌లో సివిల్ సర్జన్ స్పెషలిస్టులు 62 ఉండాలి.కానీ ప్రస్తుతం 39 మంది ఉండగా.. 23 ఖాళీలున్నాయి. డిప్యూటీ సివిల్ సర్జన్‌లు 34 మంది ఉండాల్సింది..ప్రస్తుతం 8 మంది ఉండగా..26 ఖాళీలున్నాయి. సివిల్ అసెస్టింట్ సర్జన్ పోస్టులు 121 గానూ ప్రస్తుతం 21 మందే ఉండగా... 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు భువనగిరిలో...భువనగిరిలో గత ప్రభుత్వం వైద్యకళాశాలను ఏర్పాటు చేయగా.. ఇటీవల అనుమతులు వచ్చాయి. మొత్తం 220 పడకలు ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం 100 పడకలే ఉన్నాయి. ఇప్పుడున్న భవనాలపైనే మరికొన్నింటినీ నిర్మిస్తున్నారు.ఇక్కడ కాన్పులకు సంబంధించిన శస్త్రచికిత్సలు మాత్రమే కొనసాగుతున్నాయి. ఇతర అత్యవసర సేవలు అందుబాటులో లేవు.



# పోచంపల్లి చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

### సమావేశంలో మాట్లాడుతున్న పర్సన్ ఇన్చార్జ్ ఏ శ్రీనివాస్ రావు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 27** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోనీ డై హౌస్ లో శుక్రవారం పోచంపల్లి చేనేత సహకార సంఘం 66వ సర్వసభ్య సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చేనేత సహకార సంఘ పర్సన్ ఇంచార్జ్ ఏ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చిట్టి పోలు విజయలక్ష్మి శ్రీనివాస్ హాజరయ్యారు. జ్యోతి ప్రచువలన కార్యక్రమాన్ని నిర్వహిరు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సహకార సంఘ పర్సన్ ఇంచార్జ్ మాట్లాడుతూ చేనేత కార్మికుల నూతన ఆవిష్కరణల ద్వారానే ఉపాధి మార్గాలు పెంపొందితాయని ఆయన అన్నారు. మార్కెట్ డిమాండ్ అనుగుణంగా చేనేత వస్త్రాలు రూపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు ఉంటాయని దానికి అనుగుణంగా కార్మికులు పనిచేయాలని వారు తెలిపారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం త్రిఫ్ట్ ఫండ్ కాల వ్యవధి పూర్తి కావడంతో దానికి సంబంధించిన నిధులను విడుదల చేసిందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో చేనేత రుణమాఫీకి సంబంధించి ఇప్పటికే కార్మికులకు సంబంధించిన వివరాలు సేకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, సిల్క యారన్ మర్చంట్ అధ్యక్షుడు సురపల్లి రవి, మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, ఎన్ఏడిసి బ్యాంక్ మేనేజర్ ఇందిరా, సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# మహిళలు సంఘటితమయ్యేలా కార్యాచరణ

**సూర్యాపేట–నవభూమిబ్యూరో:** పురపాలికల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. పట్టణాల్లో నివసించే ప్రతి మహిళా సంఘంలో చేరి పొదుపు చేసేలా చర్యలు తీసుకుంటోంది. ఇందుకు పురపాలికల్లో వార్డుల వారీగా సర్వే చేసి అర్హులైన కొత్త సభ్యులను గుర్తించి అక్టోబరు 13 వరకు అందరికీ సభ్యత్వం ఇప్పించనున్నారు. వార్డుకో ఆర్పీ నియామకం సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి పురపాలికలుండగా.. మొత్తం 141 వార్డులు ఉన్నాయి. మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలు, సీవోలు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిపై పర్యవేక్షణకు జిల్లా మెప్మా సమన్వయకర్త ఉంటారు. ప్రస్తుతం వార్డుకు ఒకరు చొప్పున ఆర్పీని నియమించారు. ఇంటింటికీ సిబ్బంది వచ్చి సర్వే చేపడతారు. స్వయం సహాయక సంఘాల్లో చేరని వారి వివరాలు సేకరిస్తారు. పొదుపు సంఘాల్లో చేరకపోవడానికి కారణాలు తెలుసుకుంటున్నారు. ఇలా క్షేత్రస్థాయిలో సభ్యులను గుర్తించి సంఘంలో చేర్పిస్తున్నారు. అర్హులు తప్పక చేరాలి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వార్డుల్లో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నాం. అక్టోబరు 13 వరకు సంఘంలో చేరడానికి అవకాశం ఉంది. అర్హులైన మహిళలు పొదుపు సంఘాల్లో చేరాలి.



# బాపూజికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్, చైర్మన్ భార్గవ్











**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 27:** స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నివాళులర్పించారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు చాలా అవసరం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఎఓ శ్రీనివాసశర్మ, మున్సిపల్ లో చైర్మన్ తిరునగరి భార్గవ్, కమిషనర్ ఎండి. యూసుఫ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, బి ఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మండల పరిషత్ లో ఎంపీడీఓ శేషగిరిశర్మ లు నివాళులర్పించారు.

# నీటి సహాయకులొస్తున్నారు..!



**సూర్యాపేట–నవభూమి:** పల్లెల్లో నీటి ఇబ్బందులు తీర్చడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేందుకు కసరత్తు చేస్తోంది. గ్రామాల్లో బోర్లు, మోటార్లు మరమ్మతుకు గురైై క్షణాల్లో బాగుచేయించేలా, పైపులైన్ల లీకేజీలను సవరించేలా గ్రామ మంచినీటి సహాయకులను నియమించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నల్ జల్ మిత్ర' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రతి గ్రామానికి ఒకరు చొప్పున మేజర్ పంచాయతీలో ఇద్దరు, ముగ్గురు వరకు సహాయకులను నియామకం చేపట్టి శిక్షణ ఇస్తోంది. 552 మంది నియామకం.. ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో మొత్తం 475 గ్రామాలు ఉండగా 552 మంది గ్రామ మంచినీటి సహాయకులను అధికారులు నియమించారు. ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులై, స్థానికంగా ఉంటూ, వయస్సు 45 ఏళ్లకు మించని వారిని ఎంపికచేశారు. వీరు ఆయా గ్రామాల్లో చేతి పంపులు, మోటార్ల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీలను అరికట్టడం, మంచినీటి నాణ్యత పరిశీలన, ట్యాంకులను శుభ్రపరచడం వంటి పనులు చేయనున్నారు. ఇందుకు ఖర్చులను పంచాయతీ నిధుల నుంచి భరించాల్సి ఉంటుంది. గ్రామ సహాయకుల్లోంచి మాస్టర్ ట్రైనీలను గుర్తించి వీరికి హైదరాబాద్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఆ మాస్టర్ ట్రైనీలు జిల్లాలో అక్టోబరు 24 వరకు మిగతా సహాయకులకు శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో ఎలా పనిచేయాలో సూచనలు ఇస్తారు. సత్వరమే పరిష్కారానికి అవకాశం గ్రామాల్లో ఏమైనా మోటార్లు, బోర్లు మరమ్మతుకు గురైతే వెంటనే మంచినీటి గ్రామ సహాయకులు మరమ్మతు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తారు. ఏ చిన్న తలెత్తినా వెంటనే పరిష్కరిస్తారు.

# ఏ నెయ్యి కావాలి.. నారసింహా..?



**యాదగిరిగుట్ట–నవభూమి:** కల్తీ నెయ్యితో తయారైన తిరుపతి లడ్డూ వివాదం తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలలో ప్రసాదాల తయారీ విధానాలపై కీలక చర్చ, మార్పులకు తెర తీయనుంది. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాల్లో అవసరమైన చర్యలు చేపట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. వసతుల కల్పనతో పాటు, సేవలు అందించేందుకు నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ సూచిస్తోంది. తాజాగా అన్ని దేవాలయాలలో వినియోగిస్తున్న నిత్యావసర సరకుల నాణ్యతా ప్రమాణాలపై ఆరా తీశారు. పెద్ద దేవాలయాలలో నెలసరి కావాల్సిన సరకులు, వాటిని కొనుగోలు చేస్తున్న తీరుపై నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. నాణ్యత పరిశీలనకు నెయ్యి, ఇతర సరకులను ప్రయోగశాలకు పంపించారు. నివేదికల ఆధారంగా పాలకుల ఆదేశాలతో అవసరమైన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ యోచిస్తోంది. ప్రైవేట్ సంస్థల నుంచి కాకుండా ప్రభుత్వ సంస్థ అయిన విజయ డెయిరీ నెయ్యిని ప్రసాదాల తయారీ కోసం వినియోగించాలని రాష్ట్రంలోని దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏ డెయిరీ నెయ్యిని కొనుగోలు చేయాలన్నదే ఆలయాల నిర్వాహకుల ఆలోచన. ప్రభుత్వం విజయ డెయిరీ నెయ్యిని కొనుగోలు చేయాలని, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అయిలయ్యలు మాత్రం మదర్ డెయిరీ నెయ్యినే వాడాలంటున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రసాదాల తయారీ కోసం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని మదర్ డెయిరీ సరఫరా చేస్తున్న నెయ్యినే వాడుతున్నారు. గత 30 ఏళ్లుగా అదే సహకార సంస్థ (నార్ముల్)కు చెందిన నెయ్యి కొనుగోలు కొనసాగిస్తోంది. గతంలో విజయ డెయిరీ, విజయవాడ వారి దుర్గా నెయ్యిని ఖరీదు చేశారు. రంగారెడ్డి, నల్గొండ ఉమ్మడి జిల్లాలకు చెందిన పాల ఉత్పత్తి దారుల సంక్షేమం దృష్ట్యా, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధుల సూచనలతో మదర్ డెయిరీ నెయ్యిని వినియోగిస్తున్నట్లు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో భాస్కర్‌రావు స్పష్టం చేశారు.